RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 234 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శుక్రవారం , ఆగష్టు 15, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :234 Rangareddy Editor: Ganji Venkatesh Friday, August 15, 2025 Pages:8 Price: 3/-

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు



- ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

మిగతా 3 లో

## కాశ్మీర్ క్లౌడ్‌బరస్ట్‌లో 46మృతదేహాలు లభ్యం



167మందిని కాపాడిన సహాయక సిబ్బంది

వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి

మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

శ్రీనగర్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ

మిగతా 3 లో



## కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా పునరుద్ధరణ

- ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు
- సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(పద్మక్రాంతి):

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది.

ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్

3 లో

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి



- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫ=ఒన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస-్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.







## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

- తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



న్యూఢిల్లీ,ఆగస్ట్14 (పద్మక్రాంతి):

ఎన్నికల సంఘానికి

మిగతా 3 లో



## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

- సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిలిపివేత
- సిఎం ఓమర్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు-చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ- పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు-

3 లో





## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు- 2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు.

మిగతా 3 లో




## ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబ-ోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో

మిగతా 3 లో



## ప్రేలాపనలు మానండి

- పాక్ నేతలకు జైశ్వాల్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఆగస్ట్14(పద్మక్రాంతి):

పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ (క్షూ।సశషు ÷ఎస) కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న

3 లో

## గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా



- ఆర్‌ఎస్ ప్రవీణ్ తదితరుల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్

మిగతా 3 లో

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు

పోలీస్ శాఖ,టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి



హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వ సంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సం–కుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది.

అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

- ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియ చేయాలి
- రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు– చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి–ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951–52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు– చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహ్పలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.




# ట్రంప్ సుంకాలకు కారణాలు అనేకం

- కేవలం రష్యాతో చమురు బేరం మాత్రే కాదు
- విశ్లేషకుల లోతైన అంచనా

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

ట్రంప్ భారీ సుంకాల విధింపు వెనక అనేకానేక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. కేవలం రష్యా (నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మో–పారనడానికి లేదంటున్నారు. ఇదొకకారణం మా–త్రమేనని, అలాంటివి ఎన్నో ఇప్పుడు ఆన ముందుకేసుకుని ఉన్నారని అంటున్నారు. ట్రంప్ సుంకాల విధింపుపై భారత మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్– పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణలో ఎవరి ప్రమేయం లేదని న్యూఢిల్లీ పేర్కొనడంతోనే సుంకాలు విధించారని విమర్శించారు. ఈ వ్యవ–హారంలో ట్రంప్ పదేపదే పెద్దన్న పాత్ర పోషించినట్లు ప్రకటించుకున్నారు. అయితే భారత్ దీనిని ఖండించింది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి కారణంగా ఆయన చూపాలరు. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపడానికి ప్రధానంగా రెండు కారణాలు కన్పిస్తున్నాయని తెలిపారు. బ్రిక్స్ కూటమిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది. ఈ కూటమి అమెరికాకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు– డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించాలనే లక్ష్యంతో ఉందని ఆయన భావిస్తున్నారు. ఇది ఆయనకు నచ్చని అంశం. మరొకటి.. ఉద్రిక్తతల తర్వాత భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఇది తానే చేశానని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకున్నారు. అయితే, కాల్పుల విరమణ చర్చల్లో మూడో దేశ ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. దీనిపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ ట్రంప్ ప్రమేయాన్ని గుర్తించడంతో పాటు– .. నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ ప్రతిపాదనలు కూడా చేసింది. అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో భారత వైఖరిని కూడా పలువురు ప్రశంసించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై అమెరికా ఒత్తిళ్లకు లొంగకపోవడం సరైన చర్యేనని అంటున్నారు. ఇకపోతే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలను 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ గడువుకు ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని న్యూదిల్లీ చర్చలు జరుపుతోంది. అయితే ఇవేవీ నిలవవని, ఇది అమెరికాకు కూడా నష్టం కలిగించేదే అని అంటున్నారు.



# 16 నే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

- పండితుల నిర్ణయం

**తిరుమల,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగస్టు 15 శుక్రవారమా – లేక ఆగష్టు 16 శనివారమా అన్న చర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉ



ఒడడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్థరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు. అయితే వైష్ణవాలయాల్లో మాత్రం అష్టమి తిథితో పాటు,రోహిణీ నక్షత్రం కూడా ఉండాలని అంటారు. అందుకే ప్రధాన వైష్ణవాలయాలతో పాటు, వైష్ణవ సంప్రదాయకులు అంతా సెప్టెంబర్‌లో గోకులాష్టమిని జరుపుకోబోతున్నారు.

# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

- దీంతో వ్యాపారంచేయాలని పాక్ తహతహ
- విదేశీ పెట్టుబడుల ఆకర్శణకు ప్రత్యేక కార్యాచరణ

**ఇస్లామాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్–బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రా–జెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి–బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్–స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థ్యం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.



RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మొదటి పేజీ తరువాయి

గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ సా-ధ్ధయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ఠ సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(పద్మక్రాంతి):** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు.

అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సా-యుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెపా-ఎరు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు. ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచలమైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్-యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మా-ర్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు- చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు. దీనికి చీఫ్ జస్టిస్ సమాధానం ఇస్తూ 'ప్రభుత్వం నుంచి ముందు స్పందన రానివ్వండి' అని అన్నారు. కాగా, 2023 డిసెంబర్ నెలలో సుప్రీంకోర్టు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. 42 సీట్లకు గానూ కూటమి ప్రభుత్వం 27 సీట్లు గెలిచింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పా-టై సంవత్సరం అవుతున్నా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవటంపై సుప్రీం కోర్టులో వరుసగా పిటిషన్‌లు దాఖలు అవుతున్నాయి.

# టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

మొదటి పేజీ తరువాయి

వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు- తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# యూపిలో మాఫియ ఆగడాలకు చెక్

### యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు

### ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం

### పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ



**లక్నో,ఆగస్ట్14(పద్మక్రాంతి):** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## కాశ్మీర్ క్లౌడ్‌బరస్ట్‌లో 46మృతదేహాలు లభ్యం

క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

## ఇవిఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరేలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.

బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

## ప్రేలాపనలు మానండి

నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు (శీషశ). అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చగొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు.ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ఆప ఃషస).. భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు. తమ అస్థిత్వానికి భారత్ ముప్పు తీసుకువచ్చే పరిస్థితి ఎదురైతే ప్రపంచంలో సగభాగాన్ని నాశనం చేస్తామంటూ బెదిరించారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది.

## గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా

ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు. ఈ ఘటనకు సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇప్పుడిప్పుడే అందుతోందన్నారు. తాజా పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలతో షేర్ చేసుకుంటామన్నారు. కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా చోటుచేసుకున్న మెరుపు వరదలు పెను విషాదం రేపాయి. ఈ ఘటనలో 46 మృతదేహాలను వెలికి తీసినట్లు- అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద ఇంకా అనేకమంది చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్నట్లు- తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# “ ఎస్ఎన్ డి పి”పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి

- నాణ్యత ప్రమాణాలతో త్వరగా పనులు పూర్తి చేయాలి
- మున్సిపల్,ఎస్ఎన్ డిపి" అధికారులకు ధన్యవాదములు తుంగతుర్తి





**మేడిపల్లి,ఆగస్టు 14,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరద నీటి సమస్య నివారణకు జరుగుతున్న ఎస్ ఎన్ డి పి పనులను తుంగతుర్తి రవి పరిశీలించారు.ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి చేపట్టిన ఎస్ ఎన్ డి పి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని అన్నారు.పనులు పూర్తయిన వెంటనే పీర్జాదిగూడ ప్రజలు వరద సమస్యల నుండి విముక్తి పొందుతారని అన్నారు.దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ కి, ఎస్ ఎన్ డి పి అధికారులకు తుంగతుర్తి రవి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సిఐ నాగార్జున,తహసిల్దార్ ఇబ్రహీం, ఎస్సై మాధవరెడ్డి**



**పద్మక్రాంతి, ఆగస్టు 14, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న బారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కల్వకుర్తి మండలంలోని గుండూరు.సుద్దకల్ గ్రామాల మధ్య రోడ్డు ను అధికారులు మూసివేశారు.వర్షాల వల్ల కాలువ వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడొద్దని.ప్రజలు అప్రమత్తంగా ఉండి.ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు దాటవద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున, తహసిల్దార్ ఇబ్రహీం,ఎస్సై మాధవ రెడ్డి సూచించారు.ఆ చుటూ ఉన్న గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి,ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అత్యవసర సమయాల్లో తప్ప, ఇతర సమయాల్లో ప్రజలు బయటకు రావొద్దని సూచించారు.

# పోచమ్మ బోనాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**పద్మక్రాంతి, ఆగస్టు 14, (కల్వకుర్తి ప్రతినిధి ):**

కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం .ఎడ్మ సత్యం.మాజీ వైస్ ఎంపిపి గోవర్ధన్ గుప్తా.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు.కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు.మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్.బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు.మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్. శ్రీధర్.భగత్ సింగ్.ప్రదీప్.ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గంగపుత్ర సంఘం నేతలు



**మేడిపల్లి,ఆగస్టు 14,పద్మక్రాంతి:**

నాగోల్ లో జరిగిన అంబర్పేట్ శంకర్ సోదరుడు సురేందర్ కూతురు మనీషా వివాహానికి అంబర్పేట్ శంకర్ తోపాటు గంగపుత్ర సంఘం నాయకులు దీటి గణేష్,పబ్బు సత్యనారాయణ,మైస బాలకృష్ణమూర్తి,సోమని సత్యనారాయణ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏమిచ్చి తీర్చుకోమయ్యా మీ ఋణం.


## భారత సైనికుడా... మీకు వందనం.

ఏమిచ్చి తీర్చుకోమయ్య మీ ఋణం. ఏమిచ్చిన తీర్చుకోలేనిదే మీ జ్ఞాపకం. స్వాతంత్ర భారతవనికి ముద్దుబిడ్డ భరతుడవై మా బాగుకోరు ఓయువత నువ్వు గౌరవం ఇవ్వక పోయినా, పుట్టిన దేశం కోసం ప్రాణర్పణ చేసే మహాయోద్యుడు ఈ సైనికుడు. దేశాని కోసం బాంబుల మధ్య, బుల్లెట్ల మధ్య పోరాటం చేస్తూ మన భారతావని గౌరవం కాపాడే వాడు ఒక్క సైనికుడే. కొన్ని కోట్ల కుటుంబాల కోసం తాను ఒక్కడై బార్డర్లో ఒంటరి పోరాడైనా సరే ప్రతి మూడు వందల అరభై ఐదు రోజులు దేశ భక్తి గీతాన్ని పాడుకొనే ఏకైక వీరుడు ధీరుడు శూరుడు మన రక్షక బటుడు. ఈజవానే కదరా తాను సంపాదించుకోవాలి అంటే ఎక్కడైనా వుంటూ ఏ పని చేసుకునైనా బ్రతకవచ్చు. కానీ తల్లితండ్రులు, భార్య పిల్లలను, బందు మిత్రులను వదిలి ఎక్కడో బార్డర్లో తన ప్రాణాలు పోతాయని తెలిసిన లెక్కచేయక ప్రజలను కాపాడుటకై కృషి చేసే సైనికా అందుకోనుమా అంజలి. ఇదియే మీకు మేము అర్పించే నివాళి. జయహో జయహో సైనిక జయ వీర మాత ముద్దు బిడ్డ కదలిరా ఇక అందుకోనుము జ్యోతలు మాసంతోష అభిలాషల ఆనందపు బాష్పలతో మీకు పలుకుతున్నాం. ఇవే మీకు మా జేజేలు యాభైరెండు సెకండ్ ల జాతీయ గీతం ప్రతిరోజు పాడుకుంటూ మరుక్షణంలో ఏమి జరుగుతుందో తెలియకుండానే కోట్ల జనాలను కాపాడే సైనకుడా.. ఏమిచ్చి నీ ఋణం తీర్చుకోమయ్య. ఒకమనిషి ప్రాణం పోయినప్పుడు పట్టు వస్త్రం కప్పినా రాని మరణించిన వ్యక్తి ఆత్మసంతోష పడుతుందో లేదో కానీ, దేశం కోసం పోరాడి అమరుడైన ఒక్క జవాన్ మరణిస్తే తనపై కప్పే జండాను చూసిన తన ఆత్మ మళ్ళీ జన్మంటూ ఉంటే నేను జవాన్ గానే పుట్టాలి. సంతోషంతో సాగి పోయే వారేరా మన జవాన్లు. అంత గొప్ప వీరుడైనా జవానుపై కప్పే జండాను చూసిన చాలదా. మన జన్మకి ధన్యత ఇంత గొప్ప సైనికుడికి ఏమిఇచ్చి తీర్చుకోమయ్య నీ ఋణం ఏమి ఇచ్చినా తీరనిది నీఋణం. అందుకే అందుకోవయ్య జయ మంగళ హరతులు అందుకో మా జయహో జయహో జేజేలు సంప్రదాయంలకు పుట్టినిల్లు సర్దుబాటుకు మెట్టినిల్లు అందరిలో అణువణువూ నిండి వున్నా అమ్మ లాలింపు సోదర పలకరింపు నినాదమై వస్తే బాధ్యత కలిగిన భిన్నత్వం లో ఎక్కత్వమైన నాన్న బెదిరింపు నాది అని దౌర్జన్యం చెస్తే కమ్మం గా కాటికి సాగానంపు సామ్రాజ్య చైతన్య వంత మైన నా భరత ఖ్యాతి ని పొగడజాల ఎన్ని కోట్ల నోళ్ళ కైనా చాలదాగునా అంత కిర్తి ప్రతిష్టలు కలిగిన నా భరత జాతి హౌన్నత్యం పలుకుట కైనా ఇతర దేశాలు సమవుజ్జి ఐ సరితూగునా పసుపు కుంకుమ గాజులు పువ్వులు పండ్లు తాంబులాది చీర సారెలతో స్త్రీజాతిని గౌరవించడం అన్నదమ్ముల అక్కాచెల్లెళ్ళ వలే ఏకత్వం గా కలిసి ఒకే మాటగా నిలిచి ఉండటం దేశ సేవకై జవానుగా మారి తిండి నిద్ర అన్ని తన ప్రాణం సైతం భరత మాతకు అరిపించే సైనికులను అన్ని రంగాలలో మగవారితో పాటు ఆడవారు సమానమే అన్న శివుడు పార్వతికి ఇచ్చిన అర్ధభాగమైన అర్ద నారీ స్వరరూపం అదే ఈ రోజుకు ఆడవారికి అన్నిటిలో సమానత్వం ప్రేమ ను పంచడం లో రాధా కృష్ణుల ను భార్యను కు విష్ణువు హృదయ స్థానం తాను ఏది పలికిన నా భార్య నేను ఒక్కటేమాట అని సాటి చెప్పగా భ్రహ్మ నాలుక పై సరస్వతి ఇలా ఎన్నో



ఎన్నెన్నో అద్భుతం లను కలిగిన నా భారత దేశం ప్రకృత విఖ్యత గాంచిన నా మాతృ భూమికి మంగళ మనరమ్మ జయ శుభ మంగళ మన రమ్మ జయహో జయహో జయ భారతి జయ ము జయము జయ భారతికట్టు బొట్టు కు ప్రతీక కలకాలపు కలయిక కనువిందు చేసే కదలిక కలల ప్రపంచంలో విహరించే వారి కనుల ముందు కనిపించే సౌందర్య రాసి మా మాగాణి రైతు చేతి అంబృత వాణి పచ్చని పొలాల పొలిమేరలలో నా మాతృ తల్లి అందం పొగడ సాధ్యమా ఎవరికన్నా ఏ దేశ వీర-ంలైన ఏ దేశ పౌరుడైన నా భారత జాతి కిర్తి నా భారత ఖ్యాతి నా భారత సంస్కృతి సంప్రదాయం లకు సరి తూగునా దిగ దుడుపే నా భారతి తల్లి అశీసులతో ఈ నేల పులకించిపోయి నే ఆహా అంతటి కమనీయము ఎందు వెదకిన దొరక జాలదే దేశ దేశాల కండ కండాలుగా విభజించిన నా భారత పౌరులు ఎక్కమౌదురే శత్రు శేషాన్ని సంహారించ నారసింహ అవతారం దాల్చు నే జాన్సీ లక్ష్మి బాయ్ ల గజమేత్తి శత్రు శేషాన్ని గగ్గోలా పెట్టి మట్టుపర్చునే ఈ నేల తల్లి అమ్మ ఒడిలా లాలించి లాల పోయినే అంతటి సౌందర్య రాసి నా దేశం కుల మతాలు కు అతీత మై అందరు సమానమే అని చాటి చెప్పిన ఏకైక దేశం నా భారత దేశం ఒక్కరు ఆకలి దప్పుల కన్నీరును కూడా చూడలేని కృష్ణ దేవరాయలు పరిపాలన పొందిన ఏకవీర క్షేత్రం నా మాతృ దేశం దేశాన్ని కాపాడే అన్నదాత మన రైతు కష్టం ఎరిగిన నేల నేను కన్నుల కన్న నన్ను కన్న నా భారత దేశం నిత్యమై నిఖిల


కొనియాడారు ఎందరో మహాను బావులు అందరికి వందనములు అంటూ కిర్తించిన అన్నమ్మయ్య పురందర దాసు శ్రీరామ దాసు త్యాగ రాయల నుకన్న నా పవిత్ర భారతవని అందుకోనుమా నీకు జయ మంగళ నీరాజనం ఎంతో మంది కవులను సైన్టిస్తులను గాయకులను సైనికులను రైతులను ఇలా ఎన్నో రంగాలలో ముందు కు సాగుతున్న నతల్లి భారత జాతికి ఎత్త రమ్మ హరతులు మనసు పరిమలించే ల ఎత్త రమ్మ హరతులు ఎన్నో దేవస్థానాలు నిర్వాన మైన ఈ భారత కాండకు మొక్కరమ్మ రెండు చేతులెత్తి మొక్కరమ్మ పాదాభివందవుగా జయ-ంము జయము జయ భారతి నీకు జగముల నెలే జయ హా-రతినీకు జయహో జయహో జయ భారతి మమతలు పంచె మాతృ భూమికి ఇది గో ఇదిగో మా మంగళ హారతి కరుణించే కల్పవల్లి కాపాడే కాశీపురి కారుణ్య దామిని కాంచిక పురి కాలాన్ని చాటే కన్యకా పురి కదిలింది కదిలింది శ్రీ షిరిడి సాయి పల్లకి కాపాడగా వచ్చింది శబరిమళ గిరి అదిగో అదిగో భద్రాద్రి అడుగులు వేయి అన్నవరం కి ఇదిగో ఇదిగో ఇంద్ర కిలాద్రి ఇచ్చుటే వెలసింది కనకదుర్గ దేవి కదలి ల వచ్చింది కృష్ణ వేణి కను మరుగు కానిది నా కవితల ప్రవాహిని తీరు తీరు లాడింది తిరుమల నీదు అడుగునై వస్తా అంది అలమేలు మంగమ్మ శ్రీ వెంకట నాతకై గల గల మెరిసింది గంగమ్మ యమ యమ అంటూ అన్న దరికి చేరింది యమునమ్మ కనులలో నిలిచింది కావేరమ్మ కదిలింది కదిలింది కృష్ణమ్మ పాడింది పాడింది సం-స్వతమ్మ విజయం నిచ్చే విజయవాడ కనక దుర్గమ్మ ధైర్య లక్ష్మి నీవే విజయ లక్ష్మి నీవే విద్య లక్ష్మి నీవే ఆదిలక్ష్మి నీవే అంబ భవాని మా భారతవాణి ఆయువు పెంచే అయిర్వేదం అధైర్య పరచని అధర్వనవేదం సమాజం ను కాపాడే సామవేదం యమ కింకారుల నుండి కాపాడగా వచ్చిన యజర్వేదం ఒక్కో ఋత-ంవుకు ఒక్కో ప్రత్యేకతను తెలియ జేసిన రుగ్వేదం వసంతాలు పంచె వసంత రుతువు గ్రీస్మన్ని తగ్గించే గ్రీస్మరుతువు ఇలా ఒక్కో దానికి ఒక్కో పరమార్థం నిచ్చిన నాపుణ్యదేశం నా భారతదేశం ఇలా మన జన్మసాఫల్యతను పెంచే ఇరవై ఏడు జన్మనక్షత్రంలు మనలోని అహంను నిరవియోగం చేయవచ్చిన భారత భూమిలో ఇలా ఎన్ని ఎన్ని అద్భుతాలను తిలకింప చేసిన భారత భూమికి ప్రతి పౌరుడు శీరసు వంచి తలవాల్చ వలసిందే ఇంతటి కమనీయము రమనీయం ఇతరదేశముల నందు వెదకిన దొరుకునా మనలను మనలోని మలినాలని మనలోని మనస్పర్ధలని తొలగింప చేసెనే నలుదిక్కులై మన వెంట ఉండి మనలను నడుపుతున్న తురుపు పడమర ఉత్తరం దక్షిణం కలయిక కల బోసిన ముసిముసి నగవుల ముత్యాలు వెదజల్లే వెల కట్టలేని విలువ కలిగి యుండినది కదా నాభారత దేశం.



**మదిరాజు శ్రీలక్ష్మి.**
ప్రముఖ కవయిత్రి, రచయిత్రి.
ఫోన్: 9666567484.

# సమస్యల పుట్టగా మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్

## నెలకు లక్షల అద్దె చెల్లిస్తున్న కనీస సౌకర్యాలు శూన్యం...!





**పద్మక్రాంతి, ఆగస్టు14(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకుని, విద్యార్థులు చదువుల కోసం పోరాటం చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని నోముల గ్రామంలో మహాత్మ జ్యోతి రావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్ర శాలలకు సరైన నీటి సదుపాయం లేక దుర్వాసనతో నిత్యం ఓ యుద్ధమే చేస్తున్నామని విద్యార్థులు తెలిపారు.తలుపులు సైతం లేకపోవడంతో ఈగలు వాలి దుర్వాసన వస్తుంది.వర్షానికి అక్కడక్కడ కురుస్తుండడంతో పాటు కనీసం కిటికీలు, తలుపులు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడక్కడ వర్షాలకు గోడ పెచ్చులు ఉడి పడుతున్నాయి.గత రెండు రోజులుగా విద్యుత్ సదుపాయం కూడా లేకపోవడం విశేషం, డైనింగ్ హాల్ లో కనీసం ఫాన్స్ లేవు, సరైన ప్రహరీ గోడ లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిస్తే తరగతి గదుల్లో పడుకోవాల్సి వస్తుందని విద్యార్థులు చెబుతున్నారు.ప్రభుత్వం ఈ బిల్డింగ్ అద్దె ప్రతినెల లక్షలలో చెల్లిస్తున్న యజమాన్యం సరైన వసతులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని విద్యార్థులు, ఉపాధ్యాయులు



తెలుపుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా రెసిడెన్షియల్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల కష్టాలను పరిష్కరించాలని కోరారు.

# ప్రజల పక్షాన నిలబడితే అరెస్టు లా...

- ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం
- సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్



**పద్మక్రాంతి, ఆగస్టు 14, (కల్వకుర్తి ప్రతినిధి):**

ఆకలి చావుల అంచున ఉన్న దిందా గ్రామ ప్రజలకు రైతులకు మద్దతు తెలిపిన సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరమని సీనియర్ స్వేరో నాయకులు దుబ్బ నాగేష్ దుయ్యబట్టారు.గురువారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వేరో నాయకులు జంగిలి నిరంజన్ మాట్లాడుతూ మా భూమి మాకు కావాలని దిందా నుండి హైదరాబాద్ వరకు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ముఖ్యమంత్రి నీ కలవాలని వస్తున్న పోడు రైతులకు అండగా ఉన్న మాజీ అడిషనల్ డీజీపీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం అని వారన్నారు. ప్రభుత్వానికి పోడు భూముల రైతులపైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్.మాజీ ఎంపీటీసీ చలిచిలమ జ్యోతి నిరంజన్.నాయకులు ఏకుల శ్రీను.మంగళగిరి సత్యం వెంకటయ్య.సంజీవ్.జగన్ స్వేరో నాయకులు ఆర్ఎస్పి అభిమానులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## ఆరుట్ల చెరువును సందర్శించిన ఎంపీడీవో బాలశంకర్



**పద్మక్రాంతి,ఆగస్టు 14 (ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

అతి భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్య లో భాగంగా సందర్శించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మంచాల మండలం ఆరుట్లలోని నరికేల్ల చెరువుని ఎంపీడీవో బాలశంకర్ సందర్శించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ స్నేహలత, ఏయ్ మౌనిక, ఆరుట్ల సెక్రెటరీ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## తుడుందేబ్బ జిల్లా కార్యాలయంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ విజయోత్సవ సమీక్ష సమావేశం.

- ముఖ్య అతిథిగ హాజరైనా రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్.
- జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 14,(పద్మక్రాంతి ప్రతినిధి ):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ జిల్లా కార్యలయంలో గురువారం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ విజయోత్సవ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్ హాజరు కాగా ఆయా మండాలల నుంచి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు,జిల్లా నాయకులు సమావేశానికి విచ్చేసీ, అనంతరం వారు మట్లాడుతూ ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు భారీ ఘనంగ జరగడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అందరి కృషితో, ఆదివాసి ప్రజల నమ్మకంతో ముందుకు కొనసాగింది అని తెలిపారు. తుడుందేబ్బ పైన అభిమానంతో,జాతీ మిద అభిమానంతో తుడుందేబ్బ సంఘం అధ్వర్యంలో ప్రేమల గార్డెన్ లో జరిగిన సమావేశానికి అత్యంత భారీ స్థాయి సంఖ్యతో ప్రజలు రావడం పట్ల సంతొషం వ్యక్తము పరిచినట్లు తెలిపారు. ఈ వేడుకలు పూర్వ రోజులను గుర్తు చేశాయని,ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న తుడుందేబ్బ వారికీ అభిమానం తో వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. జాతి మిద ప్రేమతో బాధ్యతతో ఇలానే జాతీ సమస్యల పోరాటాలకు, ఉద్యమానికి కూడా ముందూకూ రావాలని, హక్కుల సాధనకై పోరాటానికి ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అన్నారు.అదే విధంగ తుడుందేబ్బ గ్రామ స్థాయి, మండాలల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి నాయకుల ప్రతి ఒక్కరి కష్టంతో భారీ ఘనంగ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరపడం జరిగింది అని,ప్రతి ఒక్కరి కష్టానికి ప్రతి ఫలంగ భారీ ఘన విజయంతో కష్టం కూడా కనుమ-రుగు ఆయింది ఆని తుడుందేబ్బ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఇదే విధంగ రానున్న భవిష్యత్తూ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను



అతి త్వరలోనే జిల్లాలో ప్రకటిస్తామని, జాతి ఉద్యమా సేవలో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామనీ ఉద్యమాన్ని ఆదివాసి హక్కుల సాధనకై లక్ష్యంగా బాధ్యతలను సమర్థవంతంగా చేస్తామని తెలిపారు.మరియు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల లోటు పాటు గురించి సమగ్రంగా వివరణ ఇచ్చి విశ్లేషించారు.ఆదివాసి ఉద్యమానికి మేమూ ఎల్లప్పుడు సంసిద్ధమే ఆని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు తుడుందేబ్బ జిల్లా సలహాదారు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కనక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతీ, జిల్లా ఉపాధ్యక్షులు వెడ్మ భగవంత్ రావు, తీర్యాణి మండల అధ్యక్షులు తొడసం భాస్కర్ , వాంకిడి మండల ప్రధాన కార్యదర్శి పంద్రం సురేష్, కెరమెరి మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం భీంరావ్, వాంకిడి మండల ప్రచార కార్యదర్శి దుర్వ భాను ప్రకాష్, మండల నాయకులు శేఖర్, బొజ్జిరావు, సీడాం భీంరావ్, తుడుందేబ్బ ప్రోగ్రాం ఆర్గనైజర్ కుర్సెంగా భగవంత్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనాథ్, కొ కన్వీనర్ కోట్నక వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే.**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 14,(పద్మక్రాంతి ప్రతినిధి ):**

ఈనెల 15వ తేదీన అసిఫాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో జరగనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ సముదాయంలో జరగనున్న వేడుకల ఏర్పాట్లను ఎస్పీతో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లాలో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మూడో రోజు కొనసాగుతున్న సమ్మె.

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్.




**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 14,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హాస్పటల్ సిబ్బంది ధర్నా మూడవ రోజుకు చేరుకుంది . ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ జి జి హెచ్ లో పనిచేస్తున్న శానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి గత మూడు(2022) సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలు తెలియజేయాలి, అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది అని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి అనేకసార్లు అప్పటి డిసిహెచ్ఎస్ చెన్నకేశవ ని మరియు ఇప్పటి జి జి హెచ్ సూపరిండెంట్ ని కలిసినప్పటికీ రేపు మాపు అంటూ కాలయాపన చేసారే తప్ప సమస్యలు పరిశీలించడం లేదని అన్నారు.ఇప్పటికైనా చెన్నకేశవ పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26,000 చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ లేదా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని,కాంట్రాక్టర్ తో అప్పటి సూపర్డెంట్ డిసిహెచ్ఎస్ చిన్న కేశవ కుమ్మక్కయి కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా చిన్న కేశవ పై విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు చిరంజీవి,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)జిల్లా కార్యదర్శి మల్లేష్,కార్మికులు మురళి,నవీన్, మమత, గంగన్న, గుణవత్, సౌజన్య,సోనీ, హైమద్, జ్ఞానేశ్వర్, కమలాకర్, శ్రీకాంత్, చందు, ఫేహీమ, రూప,విమల, నిరోష,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నంది వనపర్తి లో ఉచిత వైద్య శిబిరం



**పద్మక్రాంతి, ఆగస్టు14,(యాచారం):**

ప్రభుత్వం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఇందిర ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ, నాల్గవ గురువార లలో మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామం లోఉ చితఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. దానిలో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు ,మోకాళ్ల నొప్పు లకు, చర్మ వ్యాధులకు, జీర్ణ కోశ వ్యాధులకు,శ్వాస సంబంధ వ్యాధులకు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు, మందులు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో రోగాలు బారిన పడకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కలుషితమైన నీరు తగకుండా శుద్ధమైన నీటిని తగాలి. అంటూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, అటెండర్ రాములు, ఆశ వర్కర్లు సైదమ్మ ,యాదమ్మ, సువర్ణ, గ్రామస్తులు రామ్ రెడ్డి ,విజయకుమార్ ,సుజాత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ భారీగా వర్షపు నీరు పది గేట్లు తెరిచిన అధికారులు






- పూర్తిగా నీట మునిగిన పిఎన్ టి కాలనీ
- ఈసీ నదీ పరివాహ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- అధికారులకు ఆదేశించిన ఆర్డీవో వెంకట్ రెడ్డి

**పద్మక్రాంతి ఆగస్టు 14 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

హిమాయత్ సాగర్ జలాశయం ఎక్కువ ప్రాంతాల్లో గత ఐదు రోజులంగా కురుస్తున్న భారీ వర్షాలతో హిమాయత్ నగర్ పూర్తిగా నిండిపోయింది. దీంతో జలమండలి అధికారులు 10 గేట్లను తెరిచి దిగువ ప్రాంతం ఈసీ నదిలోకి వదిలారు. ప్రభుత్వ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డిఓ కొప్పుల వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈసీ నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను తక్షణమే ఇండ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమయత్ సాగర్ జలాశయం గే ట్లు తెరవడంతో ఈసీ , మూసి నది పరివాహక ప్రాంతాలను ఆర్డీవో వెంకటరెడ్డి, రాజేంద్రనగర్ మండల తహసిల్దార్ బొమ్మ రాములు, బిజెయంసి కమీషనర్ బి. శరత్ చంద్రతో కలిసి సందర్శించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఎన్ టి కాలనీ లోతట్టు ప్రాంతాలు నీటిలో ముని పోవడంతో గురువారం అధికారులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ.....లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుటలో భాగంగా ముంపు ప్రాంతాల బాధితులను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 2 పునరావాస కేంద్రాలకు బాధితులను తరలించి వారికి అన్ని వసతులు కల్పిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జులాషాయాల్లోకి వస్తున్న ఇన్ ఫ్లోన్ ఆధారంగా అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలిస్తున్నరన్నారు. ఇప్పటివరకు 12 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశామన్నారు. ఒకవైపు ఇన్ ఫ్లో పెరుగుతుండటంతో దాని ఆధారంగానే అధికారులు ఔట్ ఫ్లో పెంచుతున్నామన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలో నివాసం ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి వారికి అవసరమైన సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ముందుగానే ప్రజల్ని అప్రమత్తం చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు.అనంతరం బిజె ఎంసి కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ....ఈసీ నది పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. ఈసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణహాని కలగకుండా ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నమన్నారు.ఇందుకుగాను గత ఐదు రోజులుగా 24 గంటల పాటు కార్పొరేషన్ సిబ్బంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ఇప్పటికే ఈసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న 12 ఇండ్లను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఇంక వరద ఉధృతి పెరుగుతున్నట్లు అందుతున్న సంకేతాల దృష్ఠి మరో 15 ఇండ్లల్లో నివాసం ఉ ంటున్న ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కార్పొరేషన్ సిబ్బంది చర్యలు చేపట్టారన్నారు.ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కె. క్యాస్ట్రో,టిపిఓ రాకేష్ మునిసిపల్, రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మద్ది యుగంధర్ రెడ్డి కుమార్తె శ్రీజరెడ్డి వివాహా మహోత్సవం

**వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు**





**మేడిపల్లి,ఆగస్టు 14,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి-ఇంద్రజ దంపతుల ఏకైక కుమార్తె శ్రీజరెడ్డి వివాహ మహోత్సవం పెద్ద అంబర్పేట్ లోని ఎస్ ఎన్ ఆర్ కళా కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ శాసనసభ్యులు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఎన్ వి ఎస్ ప్రభాకర్,బేతి సుభాష్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే బాల్ రెడ్డి రంగారెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి,అమర్ సింగ్ బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్,పీర్జాదిగూడ బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి,పలువురు రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు,బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## భారీ వర్షాలకు అలుగేల్లిన చెరువు

- నేషనల్ హైవే 44లో వరద నీరు చేరి ట్రాఫిక్కు అంతరాయం.
- జోన్ 7 జోగులాంబ డిఐజి ఎల్.ఎస్.చౌహన్, ఐపిఎస్, జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్.

**పద్మక్రాంతి, ఆగస్టు 14, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:**

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని శేర్పల్లి గ్రామ పరిధిలోని కోమటికుంట చెరువు అలుగు పారడంతో వరద నీరు శ్రీకృష్ణ ఉడిపి హొటల్ సమీపంలో నేషనల్ హైవే 44 మీదుగా ప్రవహించింది. ఈ కారణంగా కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి జోన్ 7 జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్. చౌహన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ హుటాహుటిన చేరుకొని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా డీఐజీ మాట్లాడుతూ .. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, చెరువులు, కుంటలు నిండిపోతోన్నాయి. అలుగు వల్ల ట్రాఫిక్ అంతరాయం జరగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా నేషనల్ హైవే వంటి రద్దీ మార్గాలపై నిరంతర నిఘా ఉంచి, అవ-సరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వరదలలో మనుషులు, పశువులు చిక్కుకున్న సందర్భంలో వెంటనే డయల్ 100 కి గానీ లేదా పోలీసులకు సమాచారం అందించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ఇందిరమ్మ నమూనా ఇల్లు గృహప్రవేశం.

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.**



**పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గృహప్రవేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గాన్నీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మాధకద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు. మాధకద్రవ్యాల వల్ల యువత చెడు దారులు పడుతున్నారని, మాధకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు.

## గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

- పులివెందుల, ఒంటిమిట్ట విజేతలకు పవన్ అభినందనలు

**అమరావతి,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్రప్రజలకు పవన్ పంద్రాగస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని ధ్వజమెత్తారు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ, ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చన్నారు. పులివెందులలో పోటీ– ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ తీర్పు వెల్లడించారన్నారు. ఇప్పటి వరకు ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీ–లో లేకుండా చేసుకుంటూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీకి ఆస్కారం కలిగిందని వెల్లడించారు. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు– వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకుంటు–ందన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ–సీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగిందన్నారు. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారని, ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడిందని అన్నారు. ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగిందని విమర్శించారు. ఎన్నికలు సజావుగా సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారన్నారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పవన్ అభినందనలు తెలిపారు.

## కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది

- 40 ఏళ్లుగా ఇక్కడ వైఎస్ కుటుంబం భయపెట్టింది
- రెండు జడ్పీటిసిలు గెల్చుకోవడంతో ప్రజల్లో చైతన్యం
- మీడియాసమావేశంలో మంత్రి సవిత

**కడప,ఆగస్ట్14(పద్మక్రాంతి):**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని, టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. అభ్యర్థులు గెలిచిన తరవాత ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని తెలిపారు. పులివెందులలో బీటెక్ రవి ధైర్యంగా తన భార్యని ఎన్నికల్లో నిలబెట్టారని చెప్పారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు– వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. గతంలో బీటెక్ రవి గెలిచారని, ఇప్పుడు తన భార్యను గెలిపించుకున్నారని తెలిపారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల విజయం మా యువ నాయకుడు లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నామని చెప్పారు. భయపెట్టి గెలిచిన ఎన్నికల స్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి చూపించామని పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్రవీగుతు న్నారని, కలలో కూడా జరగదని హితువు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బీ–టె–క్ రవి మాట్లాడుతూ ఇది ప్రజా విజయం, జిల్లాలో అందరూ సహకరించారని తెలిపారు. విజయానికి ప్రధానంగా నాలుగు కారణాలు ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు సుపరిపాలన, పులివెందులలో ఈరోజు కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓటు– వేసిన పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. వారికి డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని, వచ్చే ఎన్నికల్లో కూడా స్వేచ్ఛగా వచ్చి ఓట్లు– వేసి వైసిపిని తీవ్రమైన పదజాలంతో దూషించి ఓడిస్తామని పేర్కొన్నారు. అది వింటే జగన్ మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటా రని తెలిపారు. టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు. పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించాలని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- పరికరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- చేవెళ్ల పురపాలక సంఘం కమిషనర్ ఎస్. వెంకటేశం

**పద్మక్రాంతి ఆగస్టు 14 (చేవేళ్ల, ప్రతినిధి):**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ చేసినందున ఐదు రోజులగా భారీ అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల పురపాలక సంఘం కమిషనర్ ఎస్. వెంకటేశం అన్నారు. గురువారం ఆయన పద్మక్రాంతి ప్రతినిధితో మాట్లాడుతూ.... భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు నుండి బయట రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి నుంచి బయటికి రాకూడదన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, మరియు వాహనాలు మీద వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా చెట్ల క్రింద వాహనాలను నిలుపరాదని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మున్సిపాలిటీ పరిధిలో




ఎలాంటి పురాతన ఇండ్లు లేవని ఒకవేళ పురాతన ఇండ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వెంటనే ఖాళీ చేయాలని తెలిపారు. ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని, పట్టణ పరిధిలో ఎవైన శిథిలావస్థకు గురైన భవనములు ఉన్నచో ఏవైనా ఇబ్బందికర సంఘటనలు ఏర్పడినట్లయితే చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన టోల్ ఫ్రీ నెంబర్ 9866823872 ని సంప్రదించాలని కమిషనర్ తెలియజేశారు.

### అక్రమ చిట్టీల నిర్వాహకునిపై

## చర్యలు తీసుకోవాలి.

**అదనపు కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు.**



అక్రమ చిట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బొందుగుల గ్రామస్తులు..

**యాదాద్రి భువనగిరి , ఆగష్టు 14 ( పద్మక్రాంతి ) :**

చట్ట విరుద్ధంగా చిట్టీలను నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాజాపేట మండలం బొందుగుల గ్రామస్తులు గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి ఫిర్యాదు చేశారు. చిట్ ఫండ్స్ మోసంపై వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా చిట్టీల ద్వారా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోపగాని భానుచందర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. చిట్టీల పేరుతో ప్రజల వద్ద లక్షల రూపాయలను పోగుచేసి పూర్తి అయినా ఇవ్వకుండా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.

చిట్ ఫండ్ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు కట్టకుండా ప్రభుత్వాన్ని మోసం చేస–్తున్నాడని అన్నారు. వంద మందికి పైగా సభ్యుల నుంచి సేకరించిన డబ్బుతో త్వరలో పారి పోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోందని, అతను పారిపోతే తమ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని దయచేసి భానుచందర్ పై కఠిన చర్యలు తీసుకొని ఆదుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జీ బాలయ్య, కే. సిద్దయ్య, బి. శంకర్ పలువురు గ్రామస్తులున్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ.

- బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

**పద్మక్రాంతి, ఆగష్టు 14, ఊర్కొండ:**

మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీన బిజెపిమండల అధ్యక్షుడు కే. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి యువకుడు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకట బాల రామయ్య హై స్కూల్ విద్యార్థులు,రెయిన్బో చిల్డ్రన్స్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యుడు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల జనరల్ సెక్రెటరీ పరుశురాం, బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు తుప్పల వెంకటేష్, శివ, కొమ్ము శ్రీను, నీలకంఠేశ్వర్ రెడ్డి, సందీప్, లక్ష్మణ్ గౌడ్, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు వేణునాయక్, గోపి, ఆంజనేయులు, మాదారం బూత్ అధ్యక్షుడు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చింత సాయి లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమం

- నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్



**కొత్తూరు, 14 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి) :**

కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ మాతృమూర్తి చింత సాయి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ జండ గూడెం వేణుగోపాల్ గౌడ్,హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, చిలకమర్రి నరసింహ, తీగాపూర్ ఆంజనేయులు, సాకలి సంగయ్య,సాకలి నరసింహ,సాకలి రాజు, విక్రమ్,సాకలి శివ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

**మేడిపల్లి,ఆగస్టు 14,పద్మక్రాంతి:**



మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలానగర్లో కన్నా సౌజన్య తన భర్త,బాబుతో నివసిస్తుంది. 6 నెలల కిందట తన బాబుని చూసుకోవడానికి తన తల్లి పనస భద్రమ్మను (45) ఊరు నుండి పిలిపించి తన వద్దనే ఉంచుకుంటుంది. ఇది ఇలా ఉండగా రాఖీ పండుగ సందర్భంగా సౌజన్య తన సొంత గ్రామానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి తన తల్లి భద్రమ్మ కనిపించలేదు దీంతో సౌజన్య మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన మేడిపల్లి పోలీస్ స్టేషన్లో వివరాలు తెలియజేయాలని మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

## పేదింటి పెళ్లికి సహాయం..!

- పుస్తె మెట్టెలు అందించిన బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శీను ఆర్రెడీ



**నందిగామ, 14 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

పేదింటి వదువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తెమెట్టెలు బహుకరించి మానవత్వాన్ని చాటుకున్నారు నందిగామ బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శీను . గురువారం నందిగామ గ్రామానికి చెందిన ఏపూరి లక్ష్మమ్మ రమేష్ దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మి వివాహానికి తన వంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందజేశారు.

ఈ సందర్భంగా సదర్ శీను మాట్లాడుతూ.. పేద కుటుంబానికి తనవంతు సహకారం నిలవాలని ఆయన అన్నారు. పేదింటి వివహాలకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. సాయమందించిన ఆయనకు వధువు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న దహేగాం ఎస్ఐ విక్రమ్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 14,(పద్మక్రాంతి ప్రతినిధి ):**

తుపాకులు ఉన్నది సంఘవిద్రోహులను చంపడానికి కాదు సమాజాన్ని బ్రతికించడానికి అని దేహగం ఎస్ఐ విక్రమ్ నిరూపించారు. గురువారం వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించడానికి మండలంలోని పలు గ్రామాలను పర్యటించిన ఎస్ఐ, అందులో భాగంగా అయినం గ్రామానికి వచ్చేసరికి రోడ్డుపై ఒక వ్యక్తి ఫీట్స్(మూర్ఛ) వచ్చి కిందపడి కొట్టుకుంటున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ఎస్ఐ విక్రమ్ గమనించి తన చేతిలోని తుపాకీ తీసుకువచ్చి బాధితుడు చేతిలో పెట్టి అతని ప్రాణాలు కాపాడారు. వెంటనే సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ మానవత్వం చాటి ఓ మనిషి ప్రాణాలను కాపాడిన ఎస్ఐ కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమయస్ఫూర్తితో ఒక వ్యక్తి యొక్క ప్రాణాలు కాపాడిన ఎస్సై విక్రం ను కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిజాయితీ గల ఫాస్టర్ మందుముల సాయిలు పై అనవసర ఆరోపణలు చేస్తే చూస్తూ ఊర్కోం.

- నిరంతరం క్రైస్తవులకు, క్రైస్తవ సంఘాలకు మేలు చేసే వ్యక్తి.
- తీవ్రంగా ఖండించిన మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల్లోని ఫాస్టర్ ఫెలోషిప్ పెద్దలు.

**మహేశ్వరం, ఆగస్టు 14 (పద్మక్రాంతి ప్రతినిధి)**

క్రైస్తవులకు రక్షణగా, క్రైస్తవ సంఘాలకు మద్దతుగా నిలుస్తున్న బడంగ్ పేట్ క్రైస్తవ సంఘం మందుముల సాయిలు పై అనవసర ఆరోపణలు చేయడం తగదని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని ఫాస్టర్ ఫెలోషిప్ పెద్దలు హెచ్చరించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ చర్చిలో వారు పద్మక్రాంతి ప్రతినిధితో మాట్లాడారు. మందుముల సాయిలు పై ఆరోపణలు చేసే వారు ధైర్యం ఉంటే ముందుకు వచ్చి ఆరోపణలు చేయాలని వారు సూచించారు. నిరంతరం క్రైస్తవులకు, క్రైస్తవ సంఘాలకు మేలు చేస్తూ ఆయన జీవితం అంకితం చేస్తూ నిజాయితీ గల వ్యక్తి అని అన్నారు. సంఘాలలో ఎలాంటి డబ్బులు లావాదేవీలు జరుగలేదని, ముందుకు వచ్చి నిరూపించాలని హెచ్చరించారు. పురాతనమైన చర్చిల స్థలాలు అన్యాక్రాంతమైన స్థలాలను కాపాడిన మనసున్న వ్యక్తి మందుముల సాయిలు అని తెలిపారు. మంఖాల్ లో ఉన్న క్రైస్తవ సమాధుల స్థలాన్ని వ్యక్తిగతంగా వాడుకోవడం అనేది అవాస్తవమని, ఎంతో మంది క్రైస్తవుల చివరి మజిలీ చేరుకునే సమాధికులకు స్తలం లేకుంటే ప్రభుత్వాలతో కొట్లాడి 3 ఎకరాల సమాధి స్థలాన్ని మంజూరు చేయించుకున్న ఘనత ఆయనకే సాధ్యమైందన్నారు. కొందరు ఓర్వలేని వ్యక్తులు ఆరోపణలు చేసినంత మాత్రాన నిజమైపోదని, దొంగచాటుగా ఫిర్యాదులు చేయడంలోనే నిజాయితీ ఎంత ఉందో అర్థమైందన్నారు. పనికిరానివారు అభియోగం మోపిన వ్యక్తులు దొరకకుండా, ఫేక్ ఫోన్ నెంబర్లతో



సమాచారం ఇస్తే చూస్తూ ఊరుకోమని ఫాస్టర్ ఫెలోషిప్ పెద్దలు హెచ్చరించారు. పద్మక్రాంతి తో మాట్లాడినవారిలో ఫాస్టర్ ఫెలోషిప్ పెద్దలు ఇబ్రాహీం పట్నం నియోజకవర్గ చైర్మన్ దినాకర్, కార్యదర్శి దేవకుమార్, మహేశ్వరం నియోజకవర్గ చైర్మన్ ఇమానియల్, పెద్దలు బాల్ రాజ్, సరూర్ నగర్ మండల చైర్మన్ ఎబినేజర్, కార్యదర్శి సంజీవ, మీర్ పేట్ చైర్మెన్ దానిబాబు, కార్యదర్శి వరప్రసాద్, బడంగ్‌పేట్ చైర్మన్ మందుముల సాయిలు, కార్యదర్శి సోమేశ్వర్ రావ్, జల్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణ, కార్యదర్శి కుమార్ నాయక్, మహేశ్వరం మండల చైర్మన్ కె. సుందర్, కార్యదర్శి వై. రమేష్, కందుకూరు మండల చైర్మన్ బి. బాల్ రాజ్, కార్యదర్శి ఎం. ప్రభాకర్, అబ్దుల్లాపూర్ మెట్ మండల చైర్మన్ ఇలీషా, కార్యదర్శి రత్నం, ఇబ్రహీంపట్నం మండల చైర్మన్ కరుణాకర్, కార్యదర్శి రమేష్, మంచాల మండల చైర్మన్ నాను నాయక్, కార్యదర్శి సుందర్, యాచారం మండల చైర్మన్ సంజీవ, కార్యదర్శి భాస్కర్, ఉన్నారు.

శుక్రవారం, ఆగష్టు 15, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# బెట్టింగ్ యాప్‌ల కేసు

- దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు- ముంబయి, సూ-రత్, ఢిల్లీ, నోయిడా, జైపూర్, మధురై, కాన్పూర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు- ఫ్రీజ్ చేసినట్లు- ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు-, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ -క్రై-o పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు-బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు- కాజేసినట్లు- ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు- గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు- గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

# సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.

# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

- మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

నల్గొండ,ఆగస్ట్14(పద్మక్రాంతి):

నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2013లో మొహిమి ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మి ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

### మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు

# గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ- మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు-హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్-20కి సవరణ చేశారు.

## బేగంబజార్‌లో కుప్పకూలిన పురాతన భవనం

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం య-ంజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చే-యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోర-ంతున్నారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: బాలకృష్ణ

అమరావతి,ఆగస్ట్14(పద్మక్రాంతి):

గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని.. వారు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు-హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారన్నారు. గతంలో నామినేషన్ వేయడానికి నాయకులు కూడా భయపడే పరిస్థితి ఉందన్నారు. ఈసారి మాత్రం స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని వివరించారు

# భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

- మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు
- నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):



భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియల కు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమా-యత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమా-యత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు. దీంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ ఉరకలెత్తుతోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియగూడ బైపాస్‌లోకి వరద రావడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. మూసీని అనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ ప్రవహిస్తోంది. మ-రోవైపు ముసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు.

# నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

- భూనిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలి
- మక్తల్ తహసిల్కార్యాలయం వరకు రైతుల పాదయాత్ర

మక్తల్,ఆగస్ట్14(పద్మక్రాంతి):




నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించేంతవరకు భూసేకరణ చేపట్టరాదని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజవర్గానికి చెందిన వందలాది మంది మక్తల్ మండలంలోని కాట్రేవపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్ వార్ గ్రామాల రైతులు మక్తల్ తహసీల్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. జిల్లా భూ నిర్వాసితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించిన పాదయా-త్రను అనుమతుల పేరిట పోలీసులు అడ్డుకొని రైతులను అడ్డుకున్నారు. పాదయాత్రకు నేషనల్ హైవే అథారిటీ- అనుమతులు కావాలంటూ దాదాపు నాలుగు గంటల వరకు కచ్‌వార్ గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చివరకు నారాయణపేట డీఎస్పీ లింగయ్య ఆంక్షలతో అనుమతి ఇవ్వడంతో పాదయాత్ర కొనసాగింది. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి డీపీఆర్, అనుమతులు లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగమేఘాలపై రైతుల వద్ద భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న శ్రీహరి నియోజకవర్గంలో రైతులకు కొడంగల్ మాదిరిగా పరిహారం ఎందుకు ఇప్పిస్తాలేరో బహిర్గత పరచాలన్నారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తూ బలవంతంగా భూసేకరణ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ అండగా ఉండడంతోపాటు-, రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటు-ందని పేర్కొన్నారు. అనంతరం రైతులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర భూ నిర్వాసితుల కార్యదర్శి కిలే గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజుల ఆశి రెడ్డి, నాయకులు అన్వర్ హుస్సేన్, నరసింహారెడ్డి, తరుణ్, షమీ, సాగర్, రైతులు రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కేశవులు, శివ, తదితరులు ఉన్నారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పంద□

హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ-వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# రాహుల్‌ను విమర్శించే అర్హత లేదు

## రఘునందన్ రావు వ్యాఖ్యలకు అద్దంకి కౌంటర్



హైదరాబాద్,ఆగస్ట్14(పద్మక్రాంతి):

రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత రఘునందన్ రావుకు లేదని, బిఆర్ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచి హరీష్‌రావుతో ఒప్పందం చేసుకొని రఘునందన్ రావు మెదక్ ఎంపి అయ్యారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా రఘునందన్ రావు, రాహుల్ గాంధీకి ఉందని ఆయన అన్నారు. పెద్ద వాళ్లపైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని రఘునందన్ రావు అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశా-రు. రఘునందన్ రావుకు అంత సీన్ లేదని, రఘునందన్ రావుకు బిజెపిలో అంత బేస్ లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము రఘునందన్ రావుకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే రఘునందన్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చనిపోయిన వాళ్లతో టి తాగే అద్భుత అవకాశం ఈసీ రాహుల్ గాంధీకి ఇచ్చిందని, చనిపోయిన వాళ్లు ఏకంగా సుప్రీంకోర్టులో ప్రత్యక్షమవుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఈసీ నీళు మింగుతోందని వారి బండారం బయటపడుతుందన్న భయంతో బిజెపి నాయకులు న్నారని ఆయన అన్నారు. మీరెంత మాట్లాడినా ఉపయోగం లేదని, మీ కథను మా రాహుల్ గాంధీ ముగిస్తారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

- వాయువ్య దిశగా పయనించే అవకాశం
- తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు

విశాఖపట్నం,ఆగస్ట్14(పద్మక్రాంతి):

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్నారు. గురువారం విశాఖపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర – ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు- రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఎ÷-లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ...రజనీకాంత్




విలనిజం పండించిన అక్కినేనినాగార్జున కథ కన్నా ..కథనంతో సాగించిన తీరు అద్భుతం రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమీర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిథులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృథా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మర- ణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్ట్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమీర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పా- త్రలో నాగార్జున జీవించేశారు.




## పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

▪ **నటి అనుపమ పరమేశ్వరన్ విశ్వాసం**

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశా- ను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియ- ల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.


## కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్




బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పా- త్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్‌ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

▪ **హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్**





ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్థంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్థంలో కథలో భావోద్వేగ కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్సులు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్

## శ్రీవారి సేవలో పరమ్ సుందరి జంట



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని బాలీవుడ్ సినీ నటీనటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా దర్శించుకున్నారు. గురువారం ఉదయం తిరుమలకి చేరుకున్న వీరిద్దరూ నైవేద్య విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించి, పట్టు- వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశా- రు. జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి'. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటు-ంది చిత్రయూనిట్. ఈ సినిమా హిట్టు- అవ్వాలని కోరుకుంటూ ఈ జంట తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిద్దరూ కలిసి తిరుమల దర్శనం చేసుకున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు



బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహా'లో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.